www.siddipetpower.com

# సిద్దిపేట పవర్

తెలుగు దినపత్రిక

SIDDIPET POWER TELUGU DAILY

సంపుటి: 01 సంచిక: 123 హైదరాబాద్ మంగళవారం 22-07-2025 పేజీలు: 05 ఎడిటర్ : తుక్కోజు గణేష్ బాబు

## రానా, విజయ్ దేవరకొండ, ప్రకాశ్ రాజ్, మంచు లక్ష్మికి ఈడీ నోటీసులు

**హైదరాబాద్ జూలై 21 (సిద్దిపేట పవర్):**

బెట్టింగ్ యాప్స్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ED) అధికారులు దూకుడు ప్రదర్శిస్తున్నారు. విచారణలో వేగం పెంచారు. తాజాగా సినీ నటులు రాణా దగ్గుబాటి , విజయ్ దేవరకొండ ప్రకాశ్ రాజ్, మంచు లక్ష్మిలకు నోటీసులు జారీ చేశారు. జులై 23న రాణా, 30వ తేదీన ప్రకాశ్ రాజ్, ఆగష్టు 6న విజయ్ దేవరకొండ, ఆగష్టు 13న మంచులక్ష్మిలు విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. వీరితో పాటు మెటా, గూగుల్ సంస్థలకూ ఈడీ నోటీసులు జారీ చేసింది. జులై 28న సంబంధిత ప్రతినిధులు విచారణకు హాజరు కావాలని ఆదేశించింది. ఈ బెట్టింగ్ యాప్‌లతో మనీ లాండరింగ్, హవాలా లావాదేవీలు జరుగుతున్నట్లు ఆరోపణలు రావడంతో ఈడీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టింది. అయినప్పటికీ.. గూగుల్, మెటా సంస్థలు ఇలాంటి యాప్‌లను తమ మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారం చేస్తున్నాయని దర్యాప్తు సంస్థ ఆరోపించింది. ఈ టెక్ కంపెనీలు బెట్టింగ్ యాప్‌ల



ప్రకటనలకు స్లాట్లు కేటాయించడమే గాక, వెబ్‌సైట్ల లింక్‌లను కూడా అందుబాటులో ఉంచుతున్నాయని ఈడీ పేర్కొంది.

## లిక్కర్ మాఫియాకు తలొగ్గారు

- కులవృత్తులను భూస్థాపితం చేయాలని చూస్తున్నారని ఆరోపణ
- కల్లు దుకాణాలను బంద్ చేయాలని చూస్తే ఊరుకునేది లేదన్న శ్రీనివాస్ గౌడ్
- కుల వృత్తుల బాగోగులపై ప్రభుత్వం దృష్టి సారించడం లేదన్న బీఆర్ఎస్ నేత



2

బీజేపీ దానిని ఆపకుంటే మా ప్రతిఘటనను

## ఢిల్లీకి వినిపిస్తాం

- బెంగాల్‌పై బీజేపీ, ఈసీ కలిసి కుట్ర చేస్తున్నాయని ఆరోపణ
- ఓటర్ల జాబితా నుంచి బెంగాలీలను తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయన్న మమత
- బీజేపీ పాలిత రాష్ట్రాల్లో బెంగాలీలను వేధిస్తున్నారన్న మమతా బెనర్జీ


2

## హెచ్‌సీఏ అక్రమాల్లో కేటీఆర్, కవిత ప్రమేయం

పదేళ్ల పాటు రాష్ట్ర క్రికెట్ వ్యవస్థను గుప్పిట్లో పెట్టుకున్నారని విమర్శ

చాలామంది క్రికెటర్లకు గుర్తింపు లేకుండా చేశారని ఆరోపణ

కేటీఆర్, కవిత, సంపత్ కుమార్‌లను విచారించాలని డిమాండ్


2

# 'కాజీపేట' నిర్వహణ ప్రైవేటుకు?

- కోచ్ ఫ్యాక్టరీ నిర్వహణకు త్వరలో టెండర్లు
- ఐసీఎఫ్‌కు టెండర్లు పిలిచే బాధ్యత అప్పగింత
- ఏం ఉత్పత్తి చేయాలన్నదానిపై త్వరలో నిర్ణయం
- ఉత్పత్తిపై ఢిల్లీలో త్వరలో రైల్వేశాఖ మంత్రి సమీక్ష

**హైదరాబాద్ జూలై 21 (సిద్దిపేట పవర్):**

శరవేగంగా నిర్మాణమవుతున్న కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ (రైల్వే మాన్యుఫాక్చరింగ్ యూనిట్ -ఆర్ఎంయూ) నిర్వహణను ప్రైవేటు సంస్థకు అప్పగించాలని రైల్వేశాఖ యోచిస్తున్నట్లు తెలిసింది. ఈ యూనిట్ నిర్వహణ, ఉత్పత్తిని చూసుకునే సంస్థను ఎంపికచేసే

...మిగితా2లో



## జీవో 49పై రేవంత్ రెడ్డి ప్రభుత్వం కీలక నిర్ణయం


- ఆదివాసీలకు శుభవార్త చెప్పిన తెలంగాణ ప్రభుత్వం
- 'కొమురంభీమ్ కన్జర్వేషన్ కారిడార్' జీవోను నిలుపుదల చేసిన ప్రభుత్వం

ఆదివాసీల ఆందోళనలు నివృత్తి చేసే వరకు జీవో అమలు నిలిపి ఉంచాలన్న ప్రభుత్వం

**హైదరాబాద్ జూలై 21 (సిద్దిపేట పవర్):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒక కీలక నిర్ణయం తీసుకుంది. ఉమ్మడి ఆదిలాబాద్‌లోని ఆదివాసీలకు శుభవార్తను అందించింది. 'కొమురంభీమ్ కన్జర్వేషన్ కారిడార్' ఏర్పాటు కోసం జారీ చేసిన జీవో 49ని ప్రభుత్వం నిలుపుదల చేసింది. జీవో 49పై స్థానిక ఆదివాసీలలో అనుమానాలు, ఆందోళనలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జోక్యం చేసుకొని జీవోను నిలుపుదల చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

జీవోను నిలిపివేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి సీతక్క, తుడుం దెబ్బ ఆదివాసీ నేతలు ధన్యవాదాలు తెలిపారు. ఆదివాసీల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని, వారి ఆందోళనలను నివృత్తి చేసే వరకు జీవో అమలును నిలిపి ఉంచాలని ప్రభుత్వం స్పష్టం



Establishment of Komuram bheem Conservation Reserve, Asifabad District

| తేదీ | ఈవెంట్ |
|---|---|
| 06.12.2016 | రాష్ట్ర వన్యప్రాణి బోర్డు (SBWL) మొదటి సమావేశంలో కారిడార్ ప్రాంతాన్ని కన్జర్వేషన్ రిజర్వ్‌గా ప్రకటించాలనే ప్రతిపాదనను చర్చించి అంగీకరించారు. |
| 27.02.2017 | రెండవ సమావేశంలో SBWL చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్‌ను కన్జర్వేషన్ రిజర్వ్ నోటిఫికేషన్ కోసం చర్య తీసుకోవడం జరిగింది. |
| 26.06.2018 | చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్ (CWW) ఈ ప్రాంతాన్ని జటాయు వన్యప్రాణుల అభయారణ్యం (రాబందుల కొరకు) ప్రకటించాలని ప్రభుత్వానికి ప్రతిపాదన పంపారు. |
| 11.07.2019 | MoEF & CC, GoI వారి MEE (మేనేజ్‌మెంట్ ఎఫెక్టివ్‌నెస్ & మూల్యాంకనం) నివేదికలో కవ్వాల్ టైగర్ రిజర్వ్ కారిడార్ ప్రాంతాన్ని ఉపగ్రహ కేంద్రంగా ప్రకటించాలని సిఫార్సు చేసింది. |
| 04.04.2022 | కారిడార్ ల్యాండ్‌స్కేప్‌లోని ప్రాంతాలను కన్జర్వేషన్ రిజర్వ్‌గా అత్యవసరంగా ప్రకటించాలని జాతీయ పులుల సంరక్షణ సంస్థ (NTCA) తెలంగాణ అటవీ శాఖను కోరింది. |
| 06.06.2024 | NTCA మరొకసారి "బ్రిడ్జింగ్ ద గ్యాప్ 2024" అనే నివేదికలో కాగజ్‌నగర్‌లోని సిర్పూర్‌లో గుర్తించబడిన యాక్టివ్ కారిడార్‌ను రక్షిత ప్రాంతంగా ప్రకటించాలని సిఫార్సు చేసింది. |

చేసింది.

జీవో 49 ద్వారా కొమురంభీమ్ ఆసిఫాబాద్‌లో 3 లక్షల ఎకరాల అటవీ భూమిని కన్జర్వేషన్ ఫారెస్ట్ కారిడార్‌గా మార్చేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అయితే, కన్జర్వేషన్ కారిడార్ వల్ల తమ జీవనోపాధిపై ప్రభావం పడుతుందని ఆదివాసీ సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం వెనక్కి తగ్గింది!

## ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా

తన రాజీనామా లేఖను రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు పంపిన జగదీప్ ధన్‌ఖడ్

ఆరోగ్య కారణాలతో రాజీనామా చేస్తున్నట్టు వెల్లడి

తక్షణమే అమల్లోకి రాజీనామా


2

# రేషన్ కార్డులపై రేవంత్ రెడ్డి కీలక ప్రకటన!


2

రేషన్ కార్డులు నిరంతర ప్రక్రియ, ఆందోళన వద్దన్న ముఖ్యమంత్రి

ఈ నెల 25 నుంచి వచ్చే నెల 10 వరకు రేషన్ కార్డుల పంపిణీ

ఇప్పటి వరకు 7 లక్షల కొత్త రేషన్ కార్డులు జారీ చేసినట్లు వెల్లడి

ఒకప్పుడు తెలంగాణలో ఎకరం అమ్మితే

## ఏపీలో 10 ఎకరాలు వచ్చేవి..

- కాంగ్రెస్ 20 నెలల పాలనలో రాష్ట్రం అధోగతి పాలైంది
- రేవంత్ రెడ్డి చేసిన మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- ఓట్లకు, ఓట్లకు మధ్య రైతు భరోసా వస్తుంది


2

## జవహర్ నవోదయ విద్యాలయంలో ప్రారంభమైన ఫుట్బాల్ పోటీలు.




3

www.siddipetpower.com WWW.SIDDIPETPOWER.COM

# హెచ్‌సీఏ అక్రమాల్లో కేటీఆర్, కవిత ప్రమేయం

- పదేళ్ల పాటు రాష్ట్ర క్రికెట్ వ్యవస్థను గుప్పిట్లో పెట్టుకున్నారని విమర్శ
- చాలామంది క్రికెటర్లకు గుర్తింపు లేకుండా చేశారని ఆరోపణ
- కేటీఆర్, కవిత, సంపత్ కుమార్‌లను విచారించాలని డిమాండ్



**హైదరాబాద్ జూలై 21(సిద్దిపేట పవర్):**

హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) అక్రమాల్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్సీ కవిత ప్రమేయం ఉందని తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి గురువారెడ్డి ఆరోపించారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, పదేళ్ల పాటు రాష్ట్ర క్రికెట్ వ్యవస్థను వారు గుప్పిట్లో పెట్టుకున్నారని మండిపడ్డారు. చాలామంది క్రికెటర్లకు గుర్తింపు లేకుండా చేశారని విమర్శించారు.

హెచ్‌సీఏ అక్రమాలకు సంబంధించి కేటీఆర్, కవిత, సంపత్ కుమార్‌లను విచారించాలని ఆయన డిమాండ్ చేశారు. వీరి తప్పుడు నిర్ణయాల వల్ల గ్రామీణ క్రికెటర్లకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆయన అన్నారు. వచ్చిన డబ్బులు ఎక్కడికి పోయాయని ఆయన ప్రశ్నించారు. హెచ్‌సీఏలో బీసీసీఐ రాజ్యాంగాన్ని ఉల్లంఘించారని తెలిపారు. గురువారెడ్డి గతంలోనూ కేటీఆర్, కవితలపై ఆరోపణలు చేశారు.

# లిక్కర్ మాఫియాకు తలొగ్గారు

- కులవృత్తులను భూస్థాపితం చేయాలని చూస్తున్నారని ఆరోపణ
- కల్లు దుకాణాలను బంద్ చేయాలని చూస్తే ఊరుకునేది లేదన్న శ్రీనివాస్ గౌడ్
- కుల వృత్తుల బాగోగులపై ప్రభుత్వం దృష్టి సారించడం లేదన్న బీఆర్ఎస్ నేత



**హైదరాబాద్ జూలై 21(సిద్దిపేట పవర్):**

కులవృత్తులను భూస్థాపితం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తోందని, లిక్కర్ మాఫియాకు తలొగ్గి కల్తీ పేరిట పూర్తిగా గీత వృత్తిని రూపుమాపేయాలని దురాలోచన చేస్తోందని బీఆర్ఎస్ నేత శ్రీనివాస్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కల్లు దుకాణాలను బంద్ చేయాలని చూస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. గౌడ సమస్యల విషయంలో ప్రభుత్వాన్ని నిలదీసేందుకు త్వరలో కార్యాచరణను ప్రకటిస్తామని అన్నారు.

కుల వృత్తుల బాగోగులపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం దృష్టి సారించడం లేదని ఆయన ఆరోపించారు. మొదట ఔటర్ రింగు రోడ్డు లోపల, ఆ తర్వాత ఔటర్ రింగు రోడ్డు బయట కల్లును నిషేధించాలని భావిస్తున్నట్లు అర్థమవుతోందని అన్నారు. కల్లు కాంపౌండుపై నిషేధం విధిస్తే లక్షలాది మంది రోడ్ల మీద పడతారని ఆందోళన వ్యక్తం చేశారు. కల్లును బంద్ చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

లిక్కర్ కంపెనీలు, డిస్టిలరీలు అన్నీ ఒకరిద్దరు చేతుల్లోనే నడుస్తున్నాయని ఆయన అన్నారు. లిక్కర్ కంపెనీల కమీషన్లకు కక్కుర్తిపడి, లిక్కర్ మాఫియాకు తలొగ్గి కల్లు కాంపౌండ్ బంద్ చేయాలని చూస్తున్నారని అన్నారు. కల్లులో మీరే ఏదో కలిపి కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. కల్తీ కల్లును అరికట్టడంలో ప్రభుత్వం దృష్టి పెట్టడం లేదని అన్నారు. ఇతర రాష్ట్రాల్లో నిషేధించిన బీర్లను తెలంగాణలో విక్రయిస్తున్నారని ఆయన ఆరోపించారు.

# జీవో 49పై రేవంత్ రెడ్డి ప్రభుత్వం కీలక నిర్ణయం

- ఆదివాసీలకు శుభవార్త చెప్పిన తెలంగాణ ప్రభుత్వం
- 'కొమురంభీమ్ కన్జర్వేషన్ కారిడార్' జీవోను నిలుపుదల చేసిన ప్రభుత్వం
- ఆదివాసీల ఆందోళనలు నివృత్తి చేసే వరకు జీవో అమలు నిలిపి ఉంచాలన్న ప్రభుత్వం

**హైదరాబాద్ జూలై 21(సిద్దిపేట పవర్):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒక కీలక నిర్ణయం తీసుకుంది. ఉమ్మడి ఆదిలాబాద్‌లోని ఆదివాసీలకు శుభవార్తను అందించింది. 'కొమురంభీమ్ కన్జర్వేషన్ కారిడార్' ఏర్పాటు కోసం జారీ చేసిన జీవో 49ని ప్రభుత్వం నిలుపుదల చేసింది. జీవో 49పై స్థానిక ఆదివాసీలలో అనుమానాలు, ఆందోళనలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జోక్యం చేసుకొని జీవోను నిలుపుదల చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

జీవోను నిలిపివేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి సీతక్క, తుడుం దెబ్బ ఆదివాసీ నేతలు ధన్యవాదాలు తెలిపారు. ఆదివాసీల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని, వారి ఆందోళనలను నివృత్తి చేసే వరకు జీవో అమలును నిలిపి ఉంచాలని ప్రభుత్వం స్పష్టం చేసింది.

జీవో 49 ద్వారా కొమురంభీమ్ ఆసిఫాబాద్‌లో 3 లక్షల ఎకరాల అటవీ భూమిని కన్జర్వేషన్ ఫారెస్ట్ కారిడార్‌గా మార్చేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అయితే, కన్జర్వేషన్ కారిడార్ వల్ల తమ జీవనోపాధిపై ప్రభావం పడుతుందని ఆదివాసీ సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం వెనక్కి తగ్గింది!

# ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా

భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ అనూహ్య రీతిలో తన పదవికి రాజీనామా చేశారు. ఆరోగ్య కారణాలను చూపుతూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు సమర్పించిన రాజీనామా లేఖలో పేర్కొన్నారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 67(ఏ) ప్రకారం ఈ రాజీనామా తక్షణమే అమలులోకి వస్తుంది.

ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వడానికి మరియు వైద్య సలహాను పాటించడానికి తాను తక్షణమే రాజీనామా చేస్తున్నట్లు జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామా లేఖలో వెల్లడించారు. స్థిరమైన మద్దతు మరియు సహకారం అందించారంటూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, మంత్రివర్గ సభ్యులకు వారి అమూల్యమైన సహకారం మరియు మద్దతు పట్ల ధన్‌ఖడ్ ధన్యవాదాలు తెలిపారు.

తన పదవీ కాలంలో చాలా నేర్చుకున్నానని, పార్లమెంటు సభ్యుల నుంచి తనకు లభించిన ఆప్యాయత, నమ్మకం మరియు ప్రేమను ఎప్పటికీ గుర్తుంచుకుంటానని ఆయన అన్నారు. తన పదవీ కాలంలో భారతదేశ ఆర్థిక పురోగతి, అభివృద్ధిని చూసినందుకు ధన్‌ఖడ్ గర్వంగా ఉన్నట్లు పేర్కొన్నారు. "భారత్ ప్రపంచ ఖ్యాతి, అద్భుతమైన విజయాలతో నేను గర్వపడుతున్నాను. దేశం ఉజ్వల భవిష్యత్తుపై నాకు గట్టి నమ్మకం ఉంది" అని ఆయన తన వీడ్కోలు సందేశంలో తెలిపారు.

జగదీప్ ధన్‌ఖడ్ 2022 ఆగస్టు 11 నుంచి భారత ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు అందుకున్నారు. రాజ్యసభ ఛైర్మన్‌గా సేవలు అందించారు. అంతకుముందు, ఆయన 2019 నుంచి 2022 వరకు పశ్చిమ బెంగాల్ గవర్నర్‌గా కూడా పనిచేశారు. తన రాజీనామాకు ముందు, ఆయన పార్లమెంటు వర్షాకాల సమావేశాలను రాజ్యసభ ఛైర్మన్‌గా అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా, రాజకీయ విభేదాలను పక్కనపెట్టి, ఆరోగ్యకరమైన చర్చలు జరపాలని ఆయన రాజకీయ పక్షాలను కోరారు.

# 'కాజీపేట' నిర్వహణ ప్రైవేటుకు?

మొదటిపేజీ తరువాయి

బాధ్యతను చెన్నైలోని ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ (ఐసీఎఫ్)కి రైల్వే బోర్డు అప్పగించింది. సంస్థ ఎంపికకు త్వరలో టెండర్లు ఆహ్వానించాలని ఆదేశిస్తూ తాజాగా ఐసీఎఫ్‌కు లేఖ రాసింది.

ప్రస్తుతం కాజీపేట ఫ్యాక్టరీలో జరుగుతున్న సివిల్ పనులు వచ్చే ఏడాది జూన్ నాటికి పూర్తవుతాయి. 2026 చివరి నాటికి ఉత్పత్తి ప్రారంభమవుతుంది. ప్రస్తుతం నిర్మాణ పనులను రైల్వే అనుబంధ సంస్థ రైల్ వికాస్ నిగమ్ లిమిటెడ్ (ఆర్‌వీఎన్ఎల్) పర్యవేక్షిస్తోంది. క్షేత్రస్థాయిలో నిర్మాణ బాధ్యతను పవర్‌మెక్ ప్రాజెక్ట్స్ లిమిటెడ్-టైకిషా జాయింట్ వెంచర్‌కు ఆర్‌వీఎన్ఎల్ అప్పగించింది. రైల్ కోచ్‌ల తయారీకి అవసరమైన అన్ని షెడ్లు దాదాపు పూర్తికావచ్చాయి. ఈ పనులను శనివారం రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ పరిశీలించిన విషయం తెలిసిందే.

**వైదొలగనున్న ఆర్‌వీఎన్ఎల్..**

కర్ణాటకలోని యాద్గిర్‌లో ఉన్న రైలు బోగీల తయారీ కర్మాగారం నిర్వహణ, ఉత్పత్తి బాధ్యతను ఆర్‌వీఎన్ఎల్ ప్రస్తుతం నేరుగా పర్యవేక్షిస్తోంది. కాజీపేట ఫ్యాక్టరీలో ఉత్పత్తి బాధ్యతను కూడా ఆ సంస్థకే అప్పగిస్తారని భావించారు. కానీ, దానిని ప్రైవేటు సంస్థకు అప్పగించాలని రైల్వే బోర్డు నిర్ణయించింది. టెండర్లు పిలిచి ప్రైవేటు సంస్థకు కాజీపేట ఫ్యాక్టరీని అప్పగించే బాధ్యతను ఐసీఎఫ్‌కు అప్పగించింది.

**ఉత్పత్తిపై త్వరలో నిర్ణయం**

కాజీపేట కోచ్ ఫ్యాక్టరీని ఏదో ఒక నిర్ధారిత కాంపోనెంట్ ఉత్పత్తికి పరిమితం చేయకుండా, డిమాండ్ ఉన్న అన్ని రకాల కాంపోనెంట్ల ఉత్పత్తికి అనువుగా నిర్మిస్తున్నారు. ఇందుకు గాను ప్రధాన షెడ్‌లో నాలుగు బేస్‌లను ఏర్పాటు చేస్తున్నారు. ఇక్కడ వందేభారత్ రైళ్లు, సాధారణ ఎల్‌హెచ్‌బీ కోచ్‌లు, ఎలక్ట్రిక్ మల్టీ పుల్ యూనిట్ (ఈఎంయూ లోకోమోటివ్)లను తయారు చేసేలా నిర్మిస్తున్నారు. అవసరమైతే సరుకు రవాణా వ్యాగన్లను కూడా తయారు చేస్తారు. వీటిల్లో మొదట వేటిని తయారు చేయాలో ఇంకా నిర్ణయించలేదు. శనివారం రైల్వే శాఖ మంత్రి అశ్వినీవైష్ణవ్ ఫ్యాక్టరీని సందర్శించిన



సమయంలో రైల్వే బోర్డు అధికారులతో సమీక్షించి నిర్ణయించాల్సి ఉంది. కానీ, సమయాభావం వల్ల ఆయన పర్యటన పావుగంటకే పరిమితమైంది. త్వరలో ఢిల్లీలో సమీక్షించి ఉత్పత్తిపై నిర్ణయం తీసుకోనున్నారు. నిర్ణయించిన కోచ్‌ల తయారీకి వీలుగా ఐసీఎఫ్ టెండర్లు పిలుస్తుంది.

# బీజేపీ దానిని ఆపకుంటే మా ప్రతిఘటనను ఢిల్లీకి వినిపిస్తాం

- బెంగాల్‌పై బీజేపీ, ఈసీ కలిసి కుట్ర చేస్తున్నాయని ఆరోపణ
- ఓటర్ల జాబితా నుంచి బెంగాలీలను తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయన్న మమత
- బీజేపీ పాలిత రాష్ట్రాల్లో బెంగాలీలను వేధిస్తున్నారన్న మమతా బెనర్జీ

**బెంగాల్ జూలై 21(సిద్దిపేట పవర్):**

బెంగాల్ ప్రజలను, వారి భాషను బీజేపీ తక్కువ చేసి చూస్తోందని, ఈ పద్ధతిని ఆపకుంటే తమ ప్రతిఘటన ఢిల్లీకి వినిపిస్తుందని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అన్నారు. తృణమూల్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ర్యాలీలో ఆమె ప్రసంగిస్తూ, పశ్చిమ బెంగాల్‌పై బీజేపీ, ఎన్నికల సంఘం కలిసి కుట్ర చేస్తున్నాయని ఆరోపించారు. ఓటర్ల జాబితా నుంచి బెంగాలీలను తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆమె అన్నారు.

బీజేపీ పాలిత రాష్ట్రాల్లో బెంగాలీలను వేధిస్తున్నారని ఆమె ఆరోపించారు. కేంద్రంలో బీజేపీని గద్దె దించే వరకు పోరాటం చేస్తామని ఆమె స్పష్టం చేశారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ప్రజలు, మహిళలు ఎందుకు వేధింపులకు గురవుతున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఇలాంటి వాటిపై తక్షణమే చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆమె నొక్కి చెప్పారు.

బెంగాల్‌లో అధికార మార్పిడి జరిగితే అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తామని బీజేపీ నేతలు చెబుతున్నారని, కానీ 11 ఏళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉండి ఏం చేశారని ఆమె ప్రశ్నించారు. బెంగాల్ భాషపై బీజేపీ చూపుతున్న వివక్షకు నిరసనగా ఈ నెల 27 నుంచి భాషా ఉద్యమం చేపట్టబోతున్నట్లు ఆమె ప్రకటించారు. 2026 అసెంబ్లీ ఎన్నికల్లో మరిన్ని సీట్లు గెలుస్తామని, ఆ తర్వాత ఢిల్లీ పీఠాన్ని కదిలించే దిశగా ముందుకు సాగుతామని ఆమె ధీమా వ్యక్తం చేశారు.

యాభై ఏళ్ల క్రితం కాంగ్రెస్ తీసుకువచ్చిన ఎమర్జెన్సీని బీజేపీ పదేపదే గుర్తు చేస్తుంటుందని, కానీ అంతకుమించి బీజేపీ సూపర్ ఎమర్జెన్సీని అమలు చేస్తోందని ఆమె ఆరోపించారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పేరుతో బీహార్‌లో బీజేపీ వ్యతిరేక ఓటర్లను తొలగిస్తున్నారని, పశ్చిమ బెంగాల్‌లో అలా చేస్తే సహించేది లేదని అన్నారు. వారిని రాష్ట్రం నుంచి వెళ్లగొడతామని హెచ్చరించారు.



# రేషన్ కార్డులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ప్రకటన!

- రేషన్ కార్డులు నిరంతర ప్రక్రియ, ఆందోళన వద్దన్న ముఖ్యమంత్రి
- ఈ నెల 25 నుంచి వచ్చే నెల 10 వరకు రేషన్ కార్డుల పంపిణీ
- ఇప్పటి వరకు 7 లక్షల కొత్త రేషన్ కార్డులు జారీ చేసినట్లు వెల్లడి

**హైదరాబాద్ జూలై 21(సిద్దిపేట పవర్):**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేషన్ కార్డుల పంపిణీపై కీలక ప్రకటన చేశారు. ఇది నిరంతర ప్రక్రియ అని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. సోమవారం సచివాలయం వేదికగా జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కలెక్టర్లు, అధికారులు రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాలలో పాల్గొనాలని ఆదేశించారు.

ఈ నెల 25వ తేదీ నుంచి వచ్చే నెల 10 వరకు రేషన్ కార్డులను పంపిణీ చేయాలని సూచించారు. మంత్రులు బాధ్యత తీసుకొని స్థానిక ఎమ్మెల్యేలను కార్యక్రమంలో భాగస్వాములను చేయాలని అన్నారు. ప్రభుత్వం సన్నబియ్యం ఇస్తోందని, దీనితో రేషన్ కార్డులకు కూడా డిమాండ్ పెరిగిందని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. ఇప్పటి వరకు 7 లక్షలకు పైగా కొత్త రేషన్ కార్డులు ఇచ్చినట్లు తెలిపారు. అన్ని మండల కేంద్రాల్లో రేషన్ కార్డుల పంపిణీ జరగాలని అన్నారు.

రేషన్ కార్డులతో పాటు వర్షాలు, వానాకాలం, పంటసాగు, సీజనల్ వ్యాధుల అంశాలపై కూడా ఆయన సమీక్ష నిర్వహించారు. ఎరువులు దొరకడం లేదని అసత్య ప్రచారం చేస్తున్నారని ముఖ్యమంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ఏ దుకాణంలో ఎంత స్టాక్ ఉందో బయట నోటీసు బోర్డులో పెట్టాలని సూచించారు. ఎరువుల దుకాణాలపై పోలీసులు, అధికారులు నిఘా పెట్టాలని సూచించారు. ఎరువుల దారి మళ్లింపును అడ్డుకునే బాధ్యత కలెక్టర్లదేనని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. రాష్ట్రంలో సరిపడా ఎరువులు ఉన్నట్లు ఆయన వెల్లడించారు.

రాయితీ ఎరువులను ఇతర అవసరాలకు ఉపయోగిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. అత్యవసర పరిస్థితుల్లో ఖర్చు చేసేందుకు కలెక్టర్లకు రూ. 1 కోటి చొప్పున కేటాయించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.






## ఒకప్పుడు తెలంగాణలో ఎకరం అమ్మితే

# ఏపీలో 10 ఎకరాలు వచ్చేవి..

- కాంగ్రెస్ 20 నెలల పాలనలో రాష్ట్రం అధోగతి పాలైంది
- రేవంత్ రెడ్డి చేసిన మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- ఓట్లకు, ఓట్లకు మధ్య రైతు భరోసా వస్తుంది

**హైదరాబాద్ జూలై 21(సిద్దిపేట పవర్):**

ఒకప్పుడు తెలంగాణలో ఎకరా భూమి అమ్మితే ఏపీలో పదేకరాల భూమి వచ్చేదని.. రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక సీన్ రివర్స్ అయిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ఎద్దేవా చేశారు. ఏపీలో ఎకరా అమ్మితే ఇప్పుడు తెలంగాణలో రెండెకరాల భూమి వస్తుందని.. సీఎం రేవంత్ రెడ్డికి పాలన చేతకాక మన దగ్గర ఇలాంటి పరిస్థితి వచ్చిందనిమండిపడ్డారు. తెలంగాణలో మళ్ళీ కేసీఆర్ అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. సిద్దిపేట జిల్లాపై కాంగ్రెస్ పార్టీ పగపట్టిందని హరీష్ రావు పేరొన్నారు. ప్రజ్ఞాపూర్‌లో గజ్వేల్ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల విస్తృతస్థాయి సమావేశంలో మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడారు.



'కాంగ్రెస్ 20 నెలల పాలనలో రాష్ట్రం అధోగతి పాలైంది. కాంగ్రెస్ పాలనలో ప్రజలు స్వీయ అనుభవం చెందారు. రేవంత్ రెడ్డి చేసిన మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. ఏడాదికి 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగులను కాంగ్రెస్ పార్టీ రెచ్చగొట్టింది. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా ఒక్కరికి కూడా పెన్షన్ ఇవ్వలేదు కానీ 2 లక్షల పెన్షన్లు తీసేశారు. కాంగ్రెస్ పాలనలో ఎరువుల కోసం చెప్పులు క్యూలైన్లో పెట్టాల్సిన పరిస్థితి వచ్చింది. కేసీఆర్ హయాంలో నాట్లకు, నాట్లకు రైతు బంధు వచ్చేది. రేవంత్ రెడ్డి హయాంలో ఓట్లకు, ఓట్లకు మధ్య రైతు భరోసా వస్తుంది. కాంగ్రెస్ వచ్చాక బోరు బావుల మోటర్ల మెకానిక్లు మాత్రమే బాగుపడ్డారు' అని ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు.

'ఒకప్పుడు తెలంగాణలో ఎకరా భూమి అమ్మితే ఏపీలో పదేకరాల భూమి వచ్చేది. కానీ ఇక్కడ రేవంత్ రెడ్డి, అక్కడ చంద్రబాబు వచ్చాక సీన్ రివర్స్ అయింది. ఏపీలో ఎకరా అమ్మితే తెలంగాణలో రెండెకరాల భూమి వస్తుంది. రేవంత్ రెడ్డికి పాలన చేతకాక తెలంగాణలో ఇలాంటి పరిస్థితి వచ్చింది. మళ్ళీ కేసీఆర్ రావాలని ప్రజలు కోరుకుంటున్నారు. గజ్వేల్ లో కాంగ్రెస్ నేతలు వసూళ్లకు పాల్పడుతున్నారు. గజ్వేల్‌లో అన్ని మండలాల్లో గులాబీ జెండా ఎగరాలి. అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ గజ్వేల్. స్థానిక సంస్థల ఎన్నికలను ఆషామాషీగా తీసుకోవద్దు. సిద్దిపేట జిల్లాపై కాంగ్రెస్ పార్టీ పగపట్టింది. నాయకులు ఎవరు గ్రూపుల జోలికి పోవొద్దు. రిజర్వేషన్లు వచ్చినప్పుడు ఎవరు పోటీలో ఉంటారనేది చర్చించి నిర్ణయం తీసుకుందాం' అని ఎమ్మెల్యే హరీష్ రావు నేతలకు సూచించారు.

# సిద్ధిపేట జిల్లాపై కాంగ్రెస్ పార్టీ పగపట్టింది

- ఒకప్పుడు తెలంగాణలో ఎకరం అమ్మితే ఏపీలో 10 ఎకరాలు వచ్చేవి.. ఇప్పుడు సీన్ రివర్స్ అయింది!
- మాజీ మంత్రి హరీష్ రావు.

**సిద్దిపేట పవర్ ప్రతినిధి:**



ఒకప్పుడు తెలంగాణలో ఎకరా భూమి అమ్మితే ఏపీలో పదేకరాల భూమి వచ్చేదని.. రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక సీన్ రివర్స్ అయిందని మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ఎద్దేవా చేశారు. ఏపీలో ఎకరా అమ్మితే ఇప్పుడు తెలంగాణలో రెండెకరాల భూమి వస్తుందని.. సీఎం రేవంత్ రెడ్డికి పాలన చేతకాక మన దగ్గర ఇలాంటి పరిస్థితి వచ్చిందనిమండిపడ్డారు. తెలంగాణలో మళ్ళీ కేసీఆర్ అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. సిద్ధిపేట జిల్లాపై కాంగ్రెస్ పార్టీ పగపట్టిందని హరీష్ రావు పేరొన్నారు. ప్రజ్ఞాపూర్‌లో గజ్వేల్ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల విస్తృతస్థాయి సమావేశంలో మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడారు. కాంగ్రెస్ 20 నెలల పాలనలో రాష్ట్రం అధోగతి పాలైంది. కాంగ్రెస్ పాలనలో ప్రజలు స్వీయ అనుభవం చెందారు. రేవంత్ రెడ్డి చేసిన మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. ఏడాదికి 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగులను కాంగ్రెస్ పార్టీ రెచ్చగొట్టింది. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా ఒక్కరికి కూడా పెన్షన్ ఇవ్వలేదు కానీ 2 లక్షల పెన్షన్లు తీసేశారు. కాంగ్రెస్ పాలనలో ఎరువుల కోసం చెప్పులు క్యూలైన్లో పెట్టాల్సిన పరిస్థితి వచ్చింది. కేసీఆర్ హయాంలో నాట్లకు, నాట్లకు రైతు బంధు వచ్చేది. రేవంత్ రెడ్డి హయాంలో ఓట్లకు, ఓట్లకు మధ్య రైతు భరోసా వస్తుంది. కాంగ్రెస్ వచ్చాక బోరు బావుల మోటర్ల మెకానిక్లు మాత్రమే బాగుపడ్డారు' అని ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. ' ఎవరు గ్రూపుల జోలికి పోవొద్దు. రిజర్వేషన్లు వచ్చినప్పుడు ఎవరు పోటీలో ఉంటారనేది చర్చించి నిర్ణయం తీసుకుందాం' అని ఎమ్మెల్యే హరీష్ రావు నేతలకు సూచించారు.





# జవహర్ నవోదయ విద్యాలయంలో ప్రారంభమైన ఫుట్బాల్ పోటీలు.





**సిద్దిపేట పవర్ హైదరాబాద్ జూలై 21:**

జవహర్ నవోదయ విద్యాలయం వర్గల్ లో సోమవారం మూడవ నవోదయ విద్యాలయ సమితి జాతీయస్థాయి సుబ్రతో కప్ ఫుట్బాల్ టోర్నమెంట్ పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఇంటర్నేషనల్ ఫుట్బాల్ ప్లేయర్ , తెలంగాణ రాష్ట్ర ఫుట్బాల్ అసోసియేషన్ సెక్రెటరీ పాల్గుణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి క్రీడా పోటీలను నవోదయ విద్యాలయ సమితి ఉప సంచాలకులు అభిజిత్ బేరా తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సెక్రటరీ పాల్గుణ మాట్లాడుతూ మన దేశంలో ఫుట్బాల్ పట్ల కూడా ఆదరణ పెరగాలని ఆకాంక్షించారు. ఈ పోటీలో పాల్గొనే విద్యార్థులు అంతర్జాతీయ స్థాయికి ఎదుగుతారన్న విశ్వాసాన్ని ఆయన వ్యక్తపరిచారు .ఇటువంటి కార్యక్రమంలో పాల్గొన్నందుకు తనకు ఎంతో సంతోషంగా ఉందని తనకు తన పాత ఫుట్బాల్ దినాలు గుర్తుకు వచ్చాయని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. నవోదయ విద్యాలయ సమితి ఉపసంచాలకులు అభిజిత్ బేరా మాట్లాడుతూ జవహర్ నవోదస్య విద్యాలయ వర్గల్ కు ఈ టోర్నమెంట్ నిర్వహించే అవకాశం వచ్చినందుకు ప్రప్రథమంగా శుభాకాంక్షలు తెలియజేశారు. పాల్గొనే విద్యార్థులందరూ స్పోర్ట్స్ మెన్ స్పిరిట్ తో పాల్గొనాలని ఆయన కోరారు. ఫుట్బాల్ క్రీడ పట్ల అందరూ ఆసక్తి పెంచుకోవాలని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ టోర్నమెంట్ లో మొత్తము ఎనిమిది రీజన్ల విద్యార్థులు పాల్గొంటున్నారు .లక్నో ,పూణే హైదరాబాద్,జైపూర్ ,చండీగఢ్ ,షిల్లాంగ్ ,పాట్నా , భూపాల్ రీజియన్ల టీంలు ప్రాతినిధ్యం వహిస్తున్నాయి అన్నారు. నవోదయ విద్యాలయ ప్రధానచార్యులు రాజేందర్ మాట్లాడుతూ టోర్నమెంట్ నిర్వహించే చక్కటి అవకాశం ఇచ్చిన నవోదయ విద్యాలయ సమితి ఉపసంచాలకులకు తన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు .ఈ టోర్నమెంట్ మూడు రోజులపాటు సాగుతుంది .చివరి రోజు అయినా బుధవారం నాడు సాయంత్రం ముగింపు కార్యక్రమము ఉంటుందని విద్యాలయ ప్రిన్సిపల్ రాజేందర్ తెలియజేశారు. ఈ ముగింపు కార్యక్రమానికి సిద్దిపేట డివైస్ ఓ వెంకట నరసయ్య , ముఖ్య అతిథి గణ, డాక్టర్ మమత పాల్గొంటారని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ఫుట్బాల్ అధ్యక్షులు రాంగారి గణేష్, జాయింట్ సెక్రటరీ లు చక్రపాణి ,గోవర్ధన్, ఎల్లయ్య లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఫుట్బాల్ అసోసియేషన్ సెక్రటరీ పాల్గుణ నీ శాలువతో ఘనంగా సన్మా నించారు.





# 25 న జరిగే బంద్ కి సహకరించాలి

**వర్తక వాణిజ్య వ్యాపారులకు ఆహ్వాన పత్రిక అందచేసిన JAC నాయకులు**

**చేర్యాల, జూలై 21 (సిద్దిపేట పవర్)**

చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధన కోసం ఈనెల 25న ఉదయం 6గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగే చేర్యాల, మద్దూరు, కొమురవెల్లి,ధూల్మిట్ట మండల కేంద్రాల బంద్ కార్యక్రమాల్లో పాల్గొని సహకరించాలని కోరుతూ చేర్యాల పట్టణ వ్యాపార వాణిజ్య సంస్థల యాజమాన్యాలకు, సంఘం భాద్యులకు, ప్రముఖులకు,న్యాయవాదులు,వివిధ పార్టీ నాయకులకు ఆహ్వానం అందజేసిన చేర్యాల JAC నాయకులు.. కార్యక్రమంలో డా.రామగాళ్ళ పరమేశ్వర్,సాయి శివ ఫెర్టిలైజర్ అధినేత చేతిరెడ్డి సందీప్ రెడ్డి, అందె అశోక్,



# ఎమ్మెల్యే పల్లా సహకారంతో సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**పల్లా కి ధన్యవాదాలు తెలిపిన లబ్ధిదారులు**

**చేర్యాల, జూలై 21 (సిద్దిపేట పవర్ )** చేర్యాల మండలం ఆకునూరు గ్రామంలో జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి సహకారంతో అనుముల దినేష్ కు 9 వేల రూపాయలు, సిరిగిరి రాజుకు 15 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కులను చేర్యాల మండల బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి కోతిదాసు, ప్రచార కార్యదర్శి శనిగరం లక్ష్మణ్ ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి సహకారంతో సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేస్తున్నామని,పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే తమ పార్టీ ప్రధమ ప్రాధాన్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో రణం ప్రశాంత్,చిగుళ్ల బిరయ్య, ఎండి.అక్బర్,గోనేపల్లి శ్రీనివాస్,కోయినేని శ్రీనివాస్, తాటికొండ చక్రధర్,సందీటి చంద్రారెడ్డి, పందిల్ల అంజయ్య, గాజుల చంద్రం, కోతి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



# పాలమాకులలో పైప్‌లైన్ కోసం నిధుల నిరీక్షణ

**నంగునూరు జూలై 21 (సిద్దిపేట పవర్)**



సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం పాలమాకుల గ్రామ ఎస్సీ కాలనీలో తాగునీటి సమస్యకు పరిష్కారం లభించినట్లే కనిపించినా, పూర్తిస్థాయిలో నీరు అందాలంటే మరికొన్ని అడుగులు పడాల్సి ఉంది. గత కొద్ది రోజులుగా ఈ కాలనీలో తాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉండటంతో గ్రామస్తులు పలుమార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన ప్రభుత్వం, ఎస్సీ కాలనీకి ప్రత్యేకంగా బోరును మంజూరు చేసింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు బోరు తవ్వకం పూర్తయింది. కేవలం బోరు వేయడం వల్ల కాలనీ మొత్తానికి నీరు అందే పరిస్థితి లేదు. బోరు నుంచి నీటిని పంపిణీ చేయడానికి అవసరమైన మోటారు, పైప్‌లైన్ ఏర్పాటు చేసి, నల్ల కలెక్షన్ ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఈ విషయం పై ఎస్సి కాలనీ ప్రజలు గతంలోనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఎవరు స్పందించకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. అయితే మిషన్ భగీరథ ద్వారా అందే నీళ్లు అందని రోజు ఈ బోరు ఎంతోగాను ఉపయోగ పడుతుందని స్థానిక కాలనీ ప్రజలు వాపోతున్నారు. తెలంగాణ దళిత పరిరక్ష సమితి నంగునూరు మండలం అధ్యక్షుడు సుండు పరశురాములు మాట్లాడుతూ ప్రభుత్వం ఎస్సీ కాలనీకి బోరు మంజూరు చేసి,తవ్వకం పూర్తవడం హర్షణీయం. ఈ బోరు నుంచి కాలనీలోని ప్రతి ఇంటికీ తాగునీరు అందాలంటే,అవసరమైన నిధులను తక్షణమే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.బోరు మోటారు, పూర్తిస్థాయి పైప్‌లైన్ ఏర్పాటు చేసి, అన్ని ఇళ్లకు నల్లా కనెక్షన్లు ఇవ్వాలి అని ప్రభుత్వాన్ని కోరారు. సంబంధిత అధికారులు తక్షణమే ఈ విషయాన్ని పరిశీలించి,నిధులు మంజూరయ్యేలా చర్యలు తీసుకోవాలని,తద్వారా పాలమాకుల ఎస్సీ కాలనీలోని ప్రజల తాగునీటి కష్టాలు శాశ్వతంగా తీరుతాయి అని తెలంగాణ దళిత పరిరక్షణ సమితి నంగునూరు మండలం అధ్యక్షుడు సుండు పరశురాములు గారు విజ్ఞప్తి చేశారు.

# ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలపై దశల వారీ పోరాటాన్ని విజయవంతం చేయండి




ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (USPC), సిద్దిపేట జిల్లా ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలపై ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (USPC) ఆధ్వర్యంలో నిర్వహించే దశలవారీ పోరాటం విజయవంతం చేయాలని USPC సిద్దిపేట జిల్లా స్టీరింగ్ కమిటీ ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. ఈరోజు సాయంత్రం సిద్దిపేట పట్టణంలోని ప్రెస్ క్లబ్లో సమన్వయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా USPC నాయకులు జి.తిరుపతి రెడ్డి, తప్పెట్ల యాదగిరి, డి.కిష్టయ్య, సుంచు నరేందర్ లు మాట్లాడుతూ ఈ నెల 23,24 తేదీలలో మండల తహసీల్దార్ ల ద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారికి వినతి పత్రాలు సమర్పిస్తామని, ఆగస్టు 1న జిల్లా కేంద్రాల్లో ధర్నాలు నిర్వహిస్తామని, ఆగస్టు 23న హైదరాబాద్ లో రాష్ట్రస్థాయి మహాధర్నా నిర్వహిస్తామన్నారు. ఉపాధ్యాయుల ప్రమోషన్లు బదిలీల షెడ్యూల్‌ను తక్షణమే విడుదల చేసి, ఈనెలాఖరులోగా ప్రక్రియను పూర్తి చేయాలని, నూతన జిల్లాలకు డిఈఓ పోస్టులను, ప్రతి రెవెన్యూ డివిజన్‌కు డిప్యూటీ ఈఓ, నూతన మండలాలకు యంఈఓ పోస్టులను మంజూరు చేసి, ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీసు రూల్స్‌ను రూపొందించి, ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయలని, ఉపాధ్యాయుల పెన్షనర్ల, వివిధ రకాల బిల్లులను వెంటనే విడుదల చేయాలని, ప్రాథమిక పాఠశాలలకు 5571 పియస్ హెచ్‌యం పోస్టులను మంజూరు చేయాలని, పండిట్, పిఈటిల అప్‌గ్రేడేషన్ ప్రక్రియ పూర్తి అయినందున జిఒ 2,3,9,10లను రద్దు చేసి జిఒ 11,12ల ప్రకారం పదోన్నతులు కల్పించాలని, ఉపాధ్యాయుల సర్దుబాటు మార్గదర్శకాలను సవరించాలని, వివిధ జిల్లాల్లో జరిగిన పైరవీ డిప్యూటేషన్లను వెంటనే రద్దు చేయాలని,317 జిఓ బాధిత ఉపాధ్యాయులకు స్థానికత ఆధారంగా సొంత జిల్లాలకు తీసుకురావాలని,గురుకుల టైం టేబుల్ సవరించాలని,కెజిబివి, మోడల్ స్కూల్స్ టీచర్ల సమస్యలను పరిష్కరించాలని, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కాలపు జీతాన్ని వెంటనే చెల్లించాలని, కే జి బి వి, యూ ఆర్ ఎస్, సమగ్ర శిక్ష, కాంట్రాక్టు ఉద్యోగులకు కనీస వేతనం అమలు చేయాలని, మోడల్ స్కూల్, గురుకుల సిబ్బందికి 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని, గిరిజన సంక్షేమ, ఆశ్రమ పాఠశాలలోని పండిట్, పిఇటి పోస్టులను అప్ గ్రేడ్ చేసి వెంటనే పదోన్నతులు ఇవ్వాలని, ఉపాధ్యాయులను పర్యవేక్షణ అధికారులుగా నియమించాలనే ఉత్తర్వులను ఉపసంహరించాలని, విద్యారంగంలో ఎన్ జి ఓ జోక్యాన్ని నివరించాలని, అన్ని జిల్లాలకు శానిటేషన్ గ్రాంట్స్ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో భాగస్వామ్య సంఘాల నాయకులు ఎండి. అజీజ్ ,ఎం.కృష్ణ, ఏ.మనీష్‌కుమార్, కే.కనకరాజు, ర్యాకం మల్లేశం, జి . ప్రవీణ్ కుమార్ ,జి. శివాజీ, జే.నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# నిత్యం ప్రజా క్షేత్రంలో ఉండే వారికి రాజకీయ భవిష్యత్తు ఉంటుంది

**విజయ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మంత్రి పొన్నం ప్రభాకర్**

**సిద్దిపేట పవర్ కొండపాక జులై 21:**

నిత్యం ప్రజా క్షేత్రంలో ఉండే వారికి రాజకీయ భవిష్యత్తు ఉంటుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు కొమ్ము విజయకుమార్ జన్మదిన సందర్భంగా రాష్ట్ర టూరిజం , భాషా సాంస్కృతిక శాఖ ప్రభుత్వ సలహాదారులు డాక్టర్ దరువు ఎల్లన్న తో హైదరాబాదులోని మంత్రి పొన్నం ప్రభాకర్ నివాసంలో వారిని మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదాలు తీసుకున్నారు.



# కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్ లో చేరిక



**నంగునూరు జూలై 21( సిద్దిపేట పవర్)** సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం ఖాతా గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బండారి రాజు కాంగ్రెస్‌కు రాజీనామా చేసి, సోమవారం కోకాపేటలో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు కాంగ్రెస్‌లో నాయకుల మధ్య గ్రూప్ తగాదాలు, సమన్వయ లోపంతో కార్యకలాపాలు ఇందిరమ్మ ఇళ్ల పంపిణీలో అన్యాయం జరిగిందని, తనకు న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. హరీష్ రావు నాయకత్వం నచ్చడంతో బీఆర్ఎస్‌లో చేరినట్టు చెప్పారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నవీన్, రమేష్, మనోజ్, రాజ్‌కుమార్, నరేందర్ రెడ్డి, అనిల్, సాయికుమార్ పాల్గొన్నారు.